# మరణానంతర జీవితం



*Zindagi Baad-E-Maut*
*(Telugu)*

# మరణానంతర జీవితం

మూలం

మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది (రహ్మాలై)

అనువాదం

ఎస్.ఎం. మలిక్

**తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్**
సందేశభవనం, లక్కడ్‌కోట్,
హైదరాబాద్-500 002. ఫోన్: 24564583

**Marananantara Jeevitam**
**Zindagi Baad-E-Maut (Telugu)**

**TIP Series No. 12**

Written by : Maulana Maududi

Translated by : S.M. Mallick

All Rights Reserved with Publishers

37th Edition : December 2014

Copies : 2000

**Price : Rs. 15**

ISBN : 81 - 86826 - 29 - 7

Published by : **Telugu Islamic Publications Trust (Re**
Sandesha Bhavanam,
Lakkadkot, Chatta Bazar,
Hyderabad-500 002. India.
Phone: 24564583
Fax : +91 +040 + 24576237
e-mail: tiphyderabad@rediffmail.com

ypeset by : Geeturai Graphics
Lakkadkot, Hyderabad-2.

rinted at : : Cosmic Printers,
Chatta Bazar, Hyderabad.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# మరణానంతర జీవితం

మరణానంతరం మరొక జీవితం ఉన్నదా? లేదా? ఉంటే ఏ రూపంలో ఉంది? ఈ ప్రశ్న యదార్థంగా మన బుద్ధికందని విషయం. ఎందుకంటే మృత్యువు సరిహద్దుకు ఆవల ఏమయినా ఉందో లేదో చూడటానికి కావలసిన కళ్ళు మనకులేవు. అక్కడి ధ్వనిని వినగలగటానికి అవసరమయిన చెవులు కూడ మనకు లేవు. అటు ఏముందో పరిశోధించి తెలుసుకోవడానికి ఎట్టి పరికరాలు కూడా మన వద్ద లేవు. అంటే మరణానికి తదుపరి మరో జీవితం ఉందా లేదా అనే ప్రశ్న వైజ్ఞానిక శాస్త్ర పరిధిలోనికి రాదు. కాబట్టి ఎవరయినా వైజ్ఞానిక శాస్త్రం పేరుతో మరణానంతరం మరొక జీవితం లేదని వాదిస్తే అతడు చెప్పేది పూర్తిగా శాస్త్ర విరుద్ధమయిన (Unscientific) విషయం. కేవలం విజ్ఞాన శాస్త్రంపై ఆధారపడి మరణానంతరం జీవితం ఒకటి ఉందని కూడా చెప్పలేము. దాన్ని కాదనలేము కూడా. ఈ విషయంలో విశ్వసనీయమయిన పరిపూర్ణ జ్ఞానం మనకు లభించనంతవరకు మరణానంతర జీవితాన్ని ఇటు త్రోసిపుచ్చక, అటు స్వీకరించక ఉండటమే సరయిన శాస్త్రబద్ధమయిన మార్గం.

కాని మనం క్రియాత్మక జీవితంలో ఈ శాస్త్రీయ వైఖరిని అవలంబించ గలమా? ఇది ముమ్మాటికీ అసంభవం. ఒక విషయాన్ని గురించి తెలుసుకోడానికి

మన వద్ద ఏ సాధనం కూడా లేనప్పుడు దాని గురించి అవునో కాదో తేల్చక తటస్థంగా ఉండటం హేతుబద్ధమయిన విషయమే; కాని ఆ విషయమే మన అనుదిన జీవితంతో ముడిపడి ఉంటే దాని అంగీకారంపైగాని, తిరస్కారంపైగాని మన వైఖరి ఆధారపడవలసి ఉంటుంది. ఉదాహరణకు ఒక వ్యక్తిని గురించి మీకు తెలియదు. అతనితో మీకు ఎలాంటి పని పడనంతవరకు అతడు విశ్వసనీయుడనిగాని, విశ్వాసఘాతకుడనిగాని అభిప్రాయపడకుండా ఉండ గలరు. కాని అతనితో ఒక వ్యవహారంలో సంబంధం ఏర్పడినప్పుడు అతడు విశ్వసనీయుడో కాడో నిర్ణయించడం తప్పదు. అతనిది విశ్వసనీయతో, విశ్వాసఘాతుకమో రుజువుకానంతవరకు సందిగ్ధ పరిస్థితిలో అతనితో వ్యవహరిద్దామని మీరు ఊహించుకోగలరే కాని, అలా ఆచరణాత్మకంగా వ్యవహరించలేరు. ఎటొచ్చీ అతని విశ్వసనీయతను శంకిస్తూ మీరు అవలంబించే విధానం, మీరు అతని విశ్వసనీయతను నిరాకరించి అవలంబించే విధానం కంటే భిన్నమయింది కాజాలదు. కాబట్టి అంగీకారం, తిరస్కారాల మధ్య తటస్థ స్థితి కేవలం నిరాధారమైన భావం మాత్రమే. క్రియాత్మక వైఖరి ఎప్పటికీ అనుమానంపై స్థిరపడజాలదు. దీనికి అంగీకారమో, తిరస్కారమో ఏదో ఒకటి జరగడం అనివార్యం.

## ప్రాముఖ్యత

మరణానంతర జీవితానికి సంబంధించిన ప్రశ్న కేవలం ఒక తాత్విక సమస్య మాత్రమే కాదు; దీనికి మన అనుదిన జీవితంతో కడు గాఢమయిన సంబంధం ఉంది అనే విషయం కాస్త యోచిస్తేనే బోధపడగలదు. వాస్తవానికి మన నైతిక ప్రవర్తన పూర్తిగా ఈ ప్రశ్న పైనే ఆధారపడి ఉంది. జీవితం అంటే

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# మరణానంతర జీవితం

మరణానంతరం మరొక జీవితం ఉన్నదా? లేదా? ఉంటే ఏ రూపంలో ఉంది? ఈ ప్రశ్న యదార్థంగా మన బుద్ధికందని విషయం. ఎందుకంటే మృత్యువు సరిహద్దుకు అవల ఏమయినా ఉందో లేదో చూడటానికి కావలసిన కళ్ళు మనకులేవు. అక్కడి ధ్వనిని వినగలగటానికి అవసరమయిన చెవులు కూడ మనకు లేవు. అటు ఏముందో పరిశోధించి తెలుసుకోవడానికి ఎట్టి పరికరాలు కూడా మన వద్ద లేవు. అంటే మరణానికి తదుపరి మరో జీవితం ఉందా లేదా అనే ప్రశ్న వైజ్ఞానిక శాస్త్ర పరిధిలోనికి రాదు. కాబట్టి ఎవరయినా వైజ్ఞానిక శాస్త్రం పేరుతో మరణానంతరం మరొక జీవితం లేదని వాదిస్తే అతడు చెప్పేది పూర్తిగా శాస్త్ర విరుద్ధమయిన (Unscientific) విషయం. కేవలం విజ్ఞాన శాస్త్రంపై ఆధారపడి మరణానంతరం జీవితం ఒకటి ఉందని కూడా చెప్పలేము. దాన్ని కాదనలేము కూడా. ఈ విషయంలో విశ్వసనీయమయిన పరిపూర్ణ జ్ఞానం మనకు లభించనంతవరకు మరణానంతర జీవితాన్ని ఇటు త్రోసిపుచ్చక, అటు స్వీకరించక ఉండటమే సరయిన శాస్త్రబద్ధమయిన మార్గం.

కాని మనం క్రియాత్మక జీవితంలో ఈ శాస్త్రీయ వైఖరిని అవలంబించ గలమా? ఇది ముమ్మాటికీ అసంభవం. ఒక విషయాన్ని గురించి తెలుసుకోడానికి

మన వద్ద ఏ సాధనం కూడా లేనప్పుడు దాని గురించి అవునో కాదో తేల్చక తటస్థంగా ఉండటం హేతుబద్ధమయిన విషయమే; కాని ఆ విషయమే మన అనుదిన జీవితంతో ముడిపడి ఉంటే దాని అంగీకారంపైగాని, తిరస్కారంపైగాని మన వైఖరి ఆధారపడవలసి ఉంటుంది. ఉదాహరణకు ఒక వ్యక్తిని గురించి మీకు తెలియదు. అతనితో మీకు ఎలాంటి పని పడనంతవరకు అతడు విశ్వసనీయుడనిగాని, విశ్వాసఘాతకుడనిగాని అభిప్రాయపడకుండా ఉండ గలరు. కాని అతనితో ఒక వ్యవహారంలో సంబంధం ఏర్పడినప్పుడు అతడు విశ్వసనీయుడో కాడో నిర్ణయించడం తప్పదు. అతనిది విశ్వసనీయతో, విశ్వాసఘాతుకమో రుజువుకానంతవరకు సందిగ్ధ పరిస్థితిలో అతనితో వ్యవహరిద్దామని మీరు ఊహించుకోగలరే కాని, అలా ఆచరణాత్మకంగా వ్యవహరించలేరు. ఎటొచ్చీ అతని విశ్వసనీయతను శంకిస్తూ మీరు అవలంబించే విధానం, మీరు అతని విశ్వసనీయతను నిరాకరించి అవలంబించే విధానం కంటే భిన్నమయింది కాజాలదు. కాబట్టి అంగీకారం, తిరస్కారాల మధ్య తటస్థ స్థితి కేవలం నిరాధారమైన భావం మాత్రమే. క్రియాత్మక వైఖరి ఎప్పటికీ అనుమానంపై స్థిరపడజాలదు. దీనికి అంగీకారమో, తిరస్కారమో ఏదో ఒకటి జరగడం అనివార్యం.

## ప్రాముఖ్యత

మరణానంతర జీవితానికి సంబంధించిన ప్రశ్న కేవలం ఒక తాత్విక సమస్య మాత్రమే కాదు; దీనికి మన అనుదిన జీవితంతో కడు గాఢమయిన సంబంధం ఉంది అనే విషయం కాస్త యోచిస్తేనే బోధపడగలదు. వాస్తవానికి మన నైతిక ప్రవర్తన పూర్తిగా ఈ ప్రశ్న పైనే ఆధారపడి ఉంది. జీవితం అంటే

కేవలం ఇహలోక జీవితం మాత్రమే అని, దీని తరువాత మరొక జీవితం లేదనీ ఎవరయినా భావిస్తే అతని నైతిక వైఖరి ఒక విధంగా ఉంటుంది. ఒకవేళ ఇహలోక జీవితానికి తరువాత మరొక జీవితం కూడా ఉందనీ, అందులో అతని ప్రస్తుత జీవితపు మంచి చెడులకు సంబంధించిన లెక్కలు చూపవలసి ఉంటుందనీ, ఇహలోకంలో అతను చేసిన కర్మల ప్రకారం అక్కడ ప్రతిఫలం అనుభవించవలసి ఉంటుందనీ అతను నమ్మితే అతని నైతిక వైఖరి పూర్తిగా మరో రీతిలో ఉంటుంది. ఉదాహరణకు, ఒక వ్యక్తి హైదరాబాదు నుండి బొంబాయి వెళ్ళే ఉద్దేశ్యంతో ప్రయాణం చేస్తున్నాడు అనుకుందాం. బొంబాయి చేరగానే అతని ప్రయాణం ముగియటమేకాక, అక్కడి పోలీసు శాఖ, న్యాయ శాఖ ఇంకా అతన్ని విచారింపగల ఏ ఇతర శక్తి కూడా అతన్ని ప్రశ్నించజాలదని అతడు అభిప్రాయపడతాడనుకుందాం. దీనికి భిన్నంగా మరొక వ్యక్తిని తీసుకుందాం. అతను కూడా అదే బాటన ప్రయాణం చేస్తున్నాడు. బొంబాయి అతని గమ్యస్థానం కాదనీ, సముద్రం దాటి మరో దేశానికి తాను చేరవలసి ఉందని, భారత దేశ ప్రభుత్వమే ఆ దేశాన్ని పరిపాలిస్తుందనీ, ఆ ప్రభుత్వ కార్యాలయంలో తాను భారత దేశంలో చేసిన క్రియల రహస్య భోగట్టా పొందుపరచబడి ఉందనీ, అక్కడ ఉన్న రికార్డును పరిశీలించి తాను ఏ పదవికి అర్హుడో తీర్మానించబడుతుందనీ అతని నమ్మకం. ఈ ఉభయుల నడవడిక పరస్పరం ఎంత భిన్నమయి ఉంటుందో మీరే సునాయాసంగా గ్రహించగలరు. మొదటి వ్యక్తి బొంబాయి వరకు మాత్రమే తగిన ప్రయాణ సన్నాహాలు చేసుకుంటాడు. రెండవ వ్యక్తి చేసుకునే ఏర్పాట్లు బొంబాయి దాటి ఇంకా సుదూర ప్రయాణానికి తగినట్లుంటాయి. ప్రయాణంలో లాభనష్టాలు ఏవి కలిగినా అవి బొంబాయి చేరే వరకే. ఆ తరువాత వాటి ప్రసక్తి ఉండదని

మొదటి వ్యక్తి భావిస్తాడు. కాని రెండవ వ్యక్తి నిజ లాభనష్టాలు ప్రయాణపు తొలి దశలోకాక చివరి దశలో ప్రాప్తమవుతాయని తలుస్తాడు. బొంబాయి చేరేవరకు ఫలించే క్రియలపైనే మొదటి వాని దృష్టి కేంద్రీకృతమయి ఉంటుంది. కాని రెండవ వ్యక్తి సముద్రానికి ఆవల పరదేశంలో ప్రతిఫలాన్నిచ్చే కార్యాలయాలపై తన దృష్టిని లగ్నం చేసుకుంటాడు.

వీరిద్దరి వైఖరిలో ఈ వ్యత్యాసం, తమ తమ ప్రయాణపు ఆశయాల గురించి వారు తీసుకున్న నిర్ణయాల పర్యవసానమే అన్న విషయం ద్యోతకమవుతూనే ఉంది. అదే విధంగా మన నైతిక జీవితంలో కూడా మరణానంతర జీవితానికి సంబంధించిన మన విశ్వాసమే నిర్ణయాత్మకమయిన ప్రభావం కలిగి ఉంటుంది. క్రియారంగంలో మనం అడుగు వేసేటప్పుడు, దాని దిశను నిర్ణయించడం దీనిపైనే ఆధారపడి ఉంటుంది. అంటే ఈ జీవితాన్నే మన ప్రథమ జీవితంగా, ఇదే మన అంతిమ జీవితంగా కూడా భావించి వ్యవహరిస్తున్నామా? లేక దీని తరువాత రాబోయే పరలోక జీవితం, దాని ఫలితాలను కూడా దృష్టిలో ఉంచుకుని మసలుతున్నామా? అనే విషయాల కనుగుణంగానే మన మనుగడ సాగుతుంది. మొదటి రూపంలో మన అడుగు ఒక దిశలో పడుతుంది. మరొక రూపంలో దాని దిశ పూర్తిగా భిన్నమయి ఉంటుంది.

దీనివల్ల తేలేదేమంటే మరణానంతర జీవితానికి సంబంధించిన సమస్య కేవలం నిష్ప్రయోజనకరమయిన శాస్త్రీయ, తాత్విక సమస్య కాదు, ఇది క్రియాత్మక జీవితానికి సంబంధించిన సమస్య. అయితే ఈ విషయంలో సందేహం, సందిగ్ధాలతో నిలబడటానికి ఏ మాత్రం తావు లేదు. సంశయంతో మనం అవలంబించే వైఖరి తప్పనిసరిగా, పరలోక జీవితం పట్ల తిరస్కార వైఖరే

కాగలదు. కనుక మృత్యువుకు తరువాత మరొక జీవితమున్నదా? లేదా? అనే విషయాన్ని ఇదమిత్థంగా నిర్ణయించడం తప్ప మనకు మార్గాంతరం లేదు. విజ్ఞాన శాస్త్రం దీన్ని నిర్ణయించడంలో మనకు తోడ్పడలేకపోతే తర్క జ్ఞానాన్ని వినియోగించి హేతుబద్ధంగా దీన్ని తేల్చవలసి ఉంటుంది.

## హేతువు చూపే మార్గం

ఈ తార్కిక హేతువుకు ఆధారభూతాలు కాగల మూల సాధనాలు మనవద్ద ఏమున్నాయి? ఒకటి మానవుడు, రెండవది ఈ విశ్వవ్యవస్థ. మానవుణ్ణి ఈ విశ్వ వ్యవస్థకు సదృశంగా ఉంచి మానవ నైజంలో గల వివిధ అవసరాలు ఈ విశ్వవ్యవస్థలో పూర్తి అవుతున్నాయా లేక ఏదయినా లోపించి దాని పరిపూర్ణత కొరకు మరో కోవకు చెందిన వ్యవస్థ అవసరమవుతుందా? అనే విషయాన్ని గమనించాలి.

మానవునికి శరీరముంది, అది అనేక ఖనిజాలు, లవణాలు, నీరు, వాయు పదార్థాల మిశ్రమం. దీనికి అభిముఖంగా విశ్వంలో కూడా మన్ను, రాయి, లోహాలు, లవణాలు, వాయువు, నీరు మొదలయిన అగణ్యమయిన పదార్థాలున్నాయి. ఇవి పని చేయటానికి కావలసిన నియమాలన్నీ ఈ విశ్వంలో అమలులో ఉన్నాయి. బాహ్య వాతావరణంలో పర్వతాలకు, నదులకు, వాయువుకు, అవి వాటి విద్యుక్త ధర్మాన్ని నిర్వహించుకోడానికి ఈ నియమాలు ఏ విధంగా తోడ్పడుతున్నాయో అదే విధంగా మానవ శరీరానికి కూడా ఈ నియమాలకనుగుణంగా వ్యవహరించడానికి అవకాశం ఉంది.

మానవుని అస్తిత్వం తన పరిసరాల నుండి ఆహారం గ్రహించి పెరుగుతుంది. ఈ కోవకు చెందినవే విశ్వంలో గల ఈ చెట్లుచేమలు, మొక్కలూ, గడ్డిపోచలూ; పెరిగి వికాసమొందే వీటన్నిటికి కావలసిన నియమాలు, సిద్ధాంతాలు సహితం ఇక్కడ అమలులో ఉన్నాయి.

మానవుడు జీవరాశికి చెందినవాడు, స్వేచ్ఛగా సంచరించి తన జీవనోపాధిని స్వయం కృషి వల్ల పొందే జీవి, తన్నుతానే రక్షించుకునే శక్తి కలవాడు. తన సంతతి మనుగడకు తగిన ఏర్పాటు చేసుకోగల యుక్తిపరుడు. విశ్వంలో ఈ జీవరాశికి చెందిన మరెన్నో రకాల జీవాలున్నాయి. భూతలంపై, నదుల్లో, సముద్రాల్లో, గగనసీమలో అనేక జీవాలు కానవస్తాయి. ఇలాంటి జీవరాసుల మనుగడకు, వాటి క్రియాత్మక జీవిత రంగానికి పూర్తిగా సరిపోయే సిద్ధాంతాల ఆధారంగానే ఇవి జీవిస్తున్నాయి.

వీటన్నిటినీ మించి మానవుని అస్తిత్వానికి మరొక రూపం కూడా ఉంది. దాన్నే మనం నైతిక రూపం అంటాము. మనిషిలో మంచి చెడుల చైతన్యం ఉంది. వాటి విచక్షణా జ్ఞానముంది. మంచి చెడులు చేయగల శక్తి వుంది. సత్కార్యానికి సత్ఫలితం, దుష్కార్యానికి దుష్పరిణామం రూపొందాలని మనిషి నైజం వాంఛిస్తుంది. న్యాయాన్యాయాలు, సత్యాసత్యాలు, ధర్మాధర్మాలు, దయానిర్దయలు, కృతజ్ఞతా కృతఘ్నతలు, విశ్వసనీయతా ద్రోహాలు, దాతృత్వమూ లోభాలు తదితర అనేక గుణాలలో విచక్షణ చేయగలడు మనిషి. ఈ గుణాలు కేవలం ఊహాజనితమైన భావాలు కావు. ఇవి క్రియాత్మకంగా మానవుని జీవితంలో కానవస్తాయి. వీటి ప్రగాఢమయిన ప్రభావాలు మానవ సంస్కృతిపై పడతాయి. కాబట్టి మానవుని చర్యల భౌతిక ప్రభావాలు ఏ విధంగా వ్యక్త

మవుతాయో అదేవిధంగా నైతిక చర్యల ఫలితాలు సహితం వెలువడాలని మానవ జన్మకు ఆధారభూతమయిన మానవ ప్రకృతి బలవత్తరంగా కోరుతుంది.

కాని, విశ్వ వ్యవస్థను పరిశీలనగా చూడండి. ఈ వ్యవస్థలో మానవుని క్రియల నైతిక పరిణామాలు పూర్తిగా వ్యక్తమవగలవా? ఈ విశ్వంలో దీనికి అవకాశం లేదని గట్టిగా నమ్మకంతో చెప్పగలను. ఎందుకంటే కనీసం మనకు తెలిసినంతవరకు, నైతిక చైతన్యంగల మరొక సృష్టి ఈ విశ్వంలో లేదు. విశ్వ వ్యవస్థ పూర్తిగా ప్రకృతి సిద్ధాంతాలపై ఆధారపడి నడుస్తోంది. నైతిక సిద్ధాంతాలు ఆచరణలో ఉన్నట్లు ఎక్కడా కానరాదు, ఇక్కడ డబ్బుకు భారమూ, విలువలు ఉన్నాయి. కాని సత్యానికి ఈ రెండూ లేవు. ఇక్కడ మామిడి టెంక ద్వారా మామిడే పుడుతుంది. కాని సత్య బీజము నాటిన వానిపై ఎప్పుడయినా పుష్ప వర్షం కురిసినా తరచుగా పాదరక్షమాలికే ప్రాప్తమవుతుంది. భౌతిక పదార్థాలకు, ఇక్కడ చలామణిలో ఉన్న ప్రకృతి సిద్ధాంతాల ప్రకారం సర్వదా నిర్ణీత ఫలితాలు బయల్పడతాయి.

కాని, నైతిక శక్తులు పనిచేయడం వల్ల నిత్యం నిర్ణీత పరిణామాలు కలగడానికి ఇక్కడ ఎలాంటి నియమాలు లేవు. ప్రకృతి సిద్ధాంతాలే సర్వత్రా అమలులో ఉండటం మూలాన నైతిక పరిణామాలు అసలు బయల్పడటమే అసాధ్యం. ఒకవేళ బయల్పడినా ప్రకృతి సిద్ధాంతాలు అనుమతించినంతవరకే పరిమితమై ఉంటాయి. నైతికత ఒక క్రియ యొక్క ప్రత్యేక ఫలితాన్ని కోరుతుంది. కాని తరచుగా ప్రకృతి సిద్ధాంతాల జోక్యం వల్ల దానికి పూర్తిగా భిన్నమయిన ఫలితాలు వెలువడతాయి. మనిషి చేసే క్రియల నైతిక ఫలితాలు ఒక నియమానుసారంగా వ్యక్తమవడానికిగాను తన సాంస్కృతిక, రాజకీయ

వ్యవస్థల ద్వారా మనిషి స్వయంగా కొంతవరకు పాటుపడ్డాడు. కాని ఈ ప్రయత్నాలు పరిమిత పరిమాణంలో ఎంతో లోపభూయిష్టంగా జరిగాయి. ఒకవైపు ప్రకృతి సిద్ధాంతాలు వాటిని అణచివేస్తున్నాయి, మరొకవైపు మనిషిలోని ఎన్నో బలహీనతలు మానవుని సాంఘిక వ్యవస్థల్లోని లోపాలను మరింత వృద్ధిచేస్తున్నాయి.

నేను చెప్పదలచుకున్నది కొన్ని ఉదాహరణల ద్వారా వివరిస్తాను, వీటిని శ్రద్ధగా గమనించండి. ఒక వ్యక్తి తన విరోధి ఇంటికి చిచ్చుపెడతాడు. అది దహనమయిపోతుంది. ఇది అతని క్రియల భౌతిక పరిణామం. ఇల్లు కాల్చివేసి ఒక కుటుంబానికి కలిగించిన నష్టానికి సమానంగా అతనికి శిక్ష లభించడమే దీని నైతిక పర్యవసానం. కాని ఈ పర్యవసానం వ్యక్తమవటం కొన్ని విషయాలపై ఆధారపడి ఉంది. చిచ్చు పెట్టినవాని ఆచూకి తెలియాలి. అతను పోలీసులకు పట్టుబడాలి. నేరం అతనిపై రుజువు కావాలి. దహనం వల్ల వంశం, దాని భావి సంతతికి వాటిల్లిన నష్టమెంతో న్యాయస్థానం ఖచ్చితంగా అంచనా వేయగలగాలి. అప్పుడు న్యాయరీత్యా ఆ నేరస్థునికి తగిన శిక్ష విధించబడాలి. ఈ షరతుల్లో ఏ ఒక్కటి పూర్తి కాకపోయినా నైతిక పర్యవసానం బయలు పడకనేపోవచ్చు. లేదా దాని కొంత భాగం మాత్రం వ్యక్తం కావచ్చు లేదా నేరస్థుడు ఎదుటి వ్యక్తిని సర్వనాశనం చేసి ప్రపంచంలో నిక్షేపంగా తిరుగుతూ వృద్ధివికాసాలు పొంది జీవించడం కూడా సాధ్యమే!

మరో ఉదాహరణ తీసుకోండి. కొందరు వ్యక్తులు జాతీయ స్థాయిలో తమ ప్రజల విశ్వాసాభిమానాలు చూరగొంటారు. ప్రజలంతా వారి మాటను కాదనక వారిని అనుసరిస్తుంటారు. తమకుగల పలుకుబడిని, స్థానాన్ని

పురస్కరించుకుని వారు జనుల్లో సామ్రాజ్యవాద జ్వాలలు రేపుతారు. దేశ విస్తీర్ణ భావాలు ఉద్భవించేలా ప్రజల్ని ఉద్రిక్తులు చేస్తారు. పొరుగు దేశాలతో పోరుకు తలపడతారు. లక్షలాది జనుల్ని హతమారుస్తారు. ఎన్నో దేశాల్ని సర్వనాశనం చేస్తారు. కోటానుకోట్ల మానవుల్ని కడు హీనంగా, నీచంగా బ్రతకవలసిన స్థితికి త్రోస్తారు. మానవ చరిత్రపై వీరు చేసిన అఘాయిత్యాల ప్రభావం అనూహ్యమయింది. ఎన్నో శతాబ్దాల వరకు, తర తరాలుగా వేనవేల మానవులపై వ్యాపిస్తుంది. కొందరు వ్యక్తులు చేసిన ఈ మహాపరాధానికి ఈ జీవితంలో న్యాయం రీత్యా తగిన శిక్ష విధించడం సాధ్యమా? వీరిని నిలువునా ముక్కలు ముక్కలుగా నరికినా, సజీవంగా దహనం చేసినా, చిత్రహింస చేసినా లేదా మానవునికి వీలుపడే మరే శిక్ష విధించినా వారు కోటానుకోట్ల వారి భావి సంతతికి చేసిన ఎనలేని దురాగతాలకు సమానం కాజాలదు ఆ శిక్ష. ప్రస్తుత విశ్వ వ్యవస్థ ఏ ప్రకృతి సిద్ధాంతాలకు కట్టుబడి వ్యవహరిస్తుందో వాటి రీత్యా వారు తమ నేరాలకు తగిన శిక్ష పొందడం ఏ విధంగానూ సాధ్యపడదు. చంగీజు ఖాన్‌ను లేదా హిట్లర్‌ను చిత్రహింస చేసినా వారు మానవాళికి చేసిన నష్టానికి ఆ శిక్ష సమానం కాగలదా?

అదేవిధంగా మానవాళికి సత్యమూ సన్మార్గాల శిక్షణ ఇచ్చి చీకటి నుండి వెలుగులోకి దారి చూపిన ప్రవక్తలను, రుషులను, సత్పురుషులను తీసుకోండి. వారి పుణ్యమా అంటూ శతాబ్దాల తరబడి మానవ జాతి తరతరాలుగా చూపిన సన్మార్గం ద్వారా లాభమొందుతూ ఉంది. ఇంకా భవిష్యత్తులో ఎన్ని శతాబ్దాల వరకు లాభమొందుతూ ఉంటారో మనుషులు చెప్పలేరు. వారు ఆ కాలాల్లో తమకు ఎదురయిన ఎనలేని కష్టాల్ని భరించి శ్రమపడి చేసిన ఈ

సేవకు ఈ ప్రపంచంలోనే పూర్తి ఫలితం లభించడం సాధ్యమా? తన మరణానంతరం కూడా వేలాది సంవత్సరాల వరకు అసంఖ్యాక ప్రజలపై పరివ్యాప్తమయ్యే ప్రభావం గల తన క్రియకు, ప్రస్తుత ప్రకృతి సిద్ధాంతాల పరిమితిలో ఒక వ్యక్తి సంపూర్ణ ప్రతిఫలాన్ని పొందగలడా?

ఇంతకుముందు పేర్కొన్నట్లు ప్రస్తుత విశ్వ వ్యవస్థ ఏ సిద్ధాంతాలపై కొనసాగుతుందో వాటి దృష్ట్యా ప్రపంచంలో మానవ చర్యలకు నైతిక ప్రతిఫలం సంపూర్ణంగా సమకూరటానికి తగినంత అవకాశం లేదు. మరొక విషయం ఏమంటే కొన్ని సంవత్సరాల అల్ప జీవితంలో మనిషి చేసే ఒక్కో క్రియ యొక్క పరిణామాలు, పర్యవసానాలు, ప్రభావాలు బయల్పడటానికి, అవి పూర్తిగా వ్యక్తమవటానికి వేనవేల సంవత్సరాల కాలం పడుతుంది. అయితే ప్రస్తుత ప్రకృతి సిద్ధాంతాల ప్రకారం మానవునికి ఇంత దీర్ఘకాల జీవితం దొరకడం అసంభవం. దీనివల్ల హేతుబద్ధంగా తేలేది ఏమంటే మనిషి భౌతిక, పాశ్వీక అంశాలకు మాత్రం ప్రస్తుత భౌతిక లోకం (Physical World) దాని ప్రకృతి సిద్ధాంతాలు సరిపోతాయి. కాని మనిషి ఉనికి కాంక్షించే నైతిక అవసరాల కొరకు ఈ ప్రపంచం ఏ విధంగానూ సరిపోదు. వీటి కొరకు మరో విశ్వ వ్యవస్థ అవసరం. అందులో నైతిక సిద్ధాంతాలే పాలక శాసనాలు (Governing Laws) గా ఉండాలి. ప్రకృతి సిద్ధాంతాలు దీని క్రింద కేవలం ఉపసిద్ధాంతాలుగా మాత్రమే ఉండాలి. ఆ వ్యవస్థలో జీవితం పరిమితం కాక అనంతమయినదిగా ఉండాలి. అప్పుడే ఈ లోకంలో బయల్పడలేకపోయినవీ లేక భిన్నంగా బయల్పడిన నైతిక పరిణామాలన్ని వాటి నిజరూపంలో వ్యక్తం కాగలవు. అక్కడ వెండి బంగారాలకు కాదు, సత్యమూ సదాచారాలకే విలువ, స్థానం ఉండాలి. నైతిక సిద్ధాంతాల రీత్యా కాలతగినదాన్నే అగ్ని కాల్చగలగాలి. సదాచారులకు,

సన్మార్గులకు మాత్రమే అక్కడ సుఖ సంతోషాలు లభించాలి. దుష్టులకు మాత్రమే కష్టాలు, బాధలు ప్రాప్తం కావాలి. ఇలాంటి ఒక విశ్వవ్యవస్థ స్థాపించ బడటం అవసరం అని వివేకమూ కోరుతుంది, ప్రకృతీ కాంక్షిస్తుంది!

## దివ్య ఖుర్‌ఆన్ దారి చూపుతుంది

హేతుబద్ధమయిన తర్కం "ఉండి తీరాలి" అన్నవరకే మనకు దారి చూపుతుంది. అయితే వాస్తవానికి ఇలాంటి లోకం కూడా ఒకటి ఉన్నదా అనే ప్రశ్నను మన బుద్ధీ విజ్ఞానాలు రెండూ పరిష్కరించలేవు. ఇక్కడే పవిత్ర ఖుర్‌ఆన్ మనకు దోహదకరమవుతుంది. అది చెప్పేదేమంటే - "మీ వివేకమూ, మీ ప్రకృతి కాంక్షించేది వాస్తవానికి ఒక రోజు జరగబోతుంది, భౌతిక సిద్ధాంతాలపై నిర్మించబడ్డ ఈ విశ్వ వ్యవస్థ ఒక నిర్ణీత సమయాన విచ్ఛిన్నపరచబడుతుంది. తరువాత మరో ప్రపంచం నిర్మాణమవుతుంది. దానిలో భూమ్యాకాశాలు, ఇతర పదార్థాలన్నీ కొత్త పంథాలో నిర్మించబడతాయి. ఆదికాలం నుండి ప్రళయ దినం వరకు జన్మించిన మానవులందరికీ దేవుడు తిరిగి జననమిస్తాడు. వారందరినీ ఒక్కుమ్మడిగా తన ఎదుట సమూహపరుస్తాడు. ఒక్కొక్క జాతి, చివరికి మానవాళి అంతా చేసిన కర్మల జాబితా ఏ విధమయిన తప్పు, పొరపాటు లేకుండా భద్రపరచబడి ఉంటుంది. ఒక్కొక్క వ్యక్తి చేసిన ఒక్కో క్రియకు సంబంధించిన పరిణామాలు, పర్యవసానాలు, ప్రభావాలు ఎంతవరకు ప్రపంచంలో వ్యక్తమయ్యాయో దాని గాథ పూర్తిగా పొందుపరచబడి ఉంటుంది. ఈ క్రియల ప్రభావానికి గురి అయిన తరాల ప్రజలందరు సాక్ష్యుల బోనులో హాజరు చేయబడతారు. మనిషి చెప్పిన మాటల, చేసిన చేతల ముద్రపడ్డ ఒక్కొక్క అణువు తన కథనం వినిపిస్తుంది. స్వయంగా మనిషి కాళ్ళూ చేతులు

నోరూ, కళ్ళూ, చెవులు సకల అవయవాలు వాటిచేత ఆ వ్యక్తి ఎలాంటి కార్యాలు చేయించాడో సాక్ష్యమిస్తాయి. ఆ వృత్తాంతమంతా ఆలకించి అప్పుడు ఆ అత్యున్నత విశ్వప్రభువు అల్లాహ్, ఎవరూ కాదనలేని ఆ సాక్ష్యాల, ఆ కర్మల జాబితాల ఆధారంగా వ్యక్తిగతంగా ఎవరు ఎంత పారితోషికానికి యోగ్యులో, ఎవరు ఎంత శిక్షకు అర్హులో సంపూర్ణ న్యాయంతో తీర్పునిస్తాడు. ఈ పారితోషికం, శిక్షలు ఎంతో గొప్ప పరిమాణంలో ఉంటాయి. ప్రస్తుత విశ్వవ్యవస్థలోని పరిమితమయిన ప్రమాణాల ద్వారా వాటిని అంచనా వేయలేము. అక్కడి దేశ కాల ప్రమాణాలు వేరు. అక్కడి పరిణామాలు, అక్కడి ప్రకృతి సిద్ధాంతాలు వేరు. భువిలో మనిషి చేసిన ఏ సత్క్రియల ప్రభావాలు వేనవేల ఏండ్ల వరకు వ్యాపించాయో వాటి ప్రతిఫలం పూర్తిగా మనిషి అక్కడ పొందగలడు. మృత్యువు, వ్యాధి, వృద్ధాప్యాలు అతని సుఖసంతోషాలను ఒక క్షణానికి కూడా భగ్నపరచలేవు. మనిషి చేసిన ఏ దుష్కర్మల ప్రభావం వేలాది సంవత్సరాల వరకు అసంఖ్యాక ప్రజలపై వ్యాపించిందో వాటి శిక్ష మనిషి సంపూర్ణంగా అనుభవిస్తాడు. మరణమో, స్పృహకోల్పోవడమో జరిగి అతని కష్టాన్ని దూరం చేసి అతన్ని రక్షించలేవు.

ఇలాంటి జీవితం, ఇలాంటి లోకం ఒకటి అసంభవమని తలచే సంకుచిత బుద్ధిపై జాలివేస్తుంది. ప్రస్తుత ప్రకృతి సిద్ధాంతాల ఆధారంగా ప్రస్తుత విశ్వవ్యవస్థ సాధ్యమైనప్పుడు ఇతర ప్రకృతి సిద్ధాంతాలపై మరో విశ్వవ్యవస్థ రూపొందడం ఎందుకు సాధ్యపడదు? అయితే వాస్తవానికి ఇలా తప్పక జరుగుతుంది అనే విషయాన్ని తార్కిక ఆధారాలతోగాని, వైజ్ఞానిక నిరూపణలతోగాని నిర్ణయించడం అసాధ్యం; దీనికి అగోచర విషయాలపై విశ్వాసం ఉండటం ఎంతైనా అవసరం.

-: సమాప్తం :-

# తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ ప్రచురణలు

| | పుస్తకం పేరు | వెల (రూ.లు) |
|---|---|---|
| 1. | దివ్యఖుర్ఆన్ | 270 |
| 2. | ఖుర్ఆన్ అవగాహనం (30వ భాగం) | 200 |
| 3. | దివ్యఖుర్ఆన్ (30వ భాగం) | 25 |
| 4. | హదీసు వెలుగు | (స్టాకులో లేదు) |
| 5. | హదీసు వెలుగు (అరబీ మూలంతో) | 90 |
| 6. | ప్రవక్త ప్రవచనం (అరబీ మూలంతో) | 80 |
| 7. | ఇస్లామీయ జీవన సరళి | 90 |
| 8. | మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) | 60 |
| 9. | ఇస్లాం అపోర్థాల మబ్బుల్లో | 80 |
| 10. | ఇదియే ఇస్లాం | 50 |
| 11. | నేను ఆరాధించే ఇస్లాం | 30 |
| 12. | వెన్నెల తెరలు | 24 |
| 13. | సందేహాలు-సమాధానాలు | 25 |
| 14. | జుమా ప్రసంగాలు | 75 |
| 15. | సంకెళ్ళు | 24 |
| 16. | ప్రభువు పిలుస్తున్నాడు | 25 |
| 17. | ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలు | 12 |
| 18. | ధర్మపథంలో జీవనరథం | 18 |
| 19. | ఇస్లాం శిక్షణ | 25 |
| 20. | ఆరాధనలు | 10 |
| 21. | నమాజ్ పుస్తకం | 12 |
| 22. | ఇస్లామ్ ప్రవక్త ముహమ్మద్ | 12 |
| 23. | ఇస్లామ్ మరియు అజ్ఞానం | 10 |
| 24. | సాక్ష్యం మానవాళి సమక్షంలో | 10 |
| 25. | ఇస్లాం రాజకీయ సిద్ధాంతం | 10 |
| 26. | హేతువు కాంతిలో దైవప్రవక్త | 10 |
| 27. | ప్రవక్త సందేశం | 10 |
| 28. | ఖుర్ఆన్ అవగాహనకు మూలసూత్రాలు | 12 |
| 29. | భవబంధాలు మోక్షానికి ప్రతిబంధకాలా? | 08 |
| 30. | అంటరానితనం | 10 |
| 31. | ఆదర్శమూర్తి | 10 |
| 32. | శ్రేయస్కరమార్గం | 10 |
| 33. | మరణానంతర జీవితం | 6 |
| 34. | ధర్మ సంస్థాపనం | 8 |
| 35. | నమాజ్ | 7 |
| 36. | ఇస్లాం పరిచయం | 10 |
| 37. | ముఖ్య హితవులు | 8 |
| 8. | కారుణ్య వ్యవస్థ | 10 |
| 9. | దివ్యఖుర్ఆన్ ముహమ్మద్ రచనకాదు | 6 |
| 0. | పరదా ప్రగతికి ప్రతిబంధకమా? | 6 |
| 1. | యదార్థమేది? | 6 |
| 2. | దైవ నియమావళి | 6 |
| 3. | లోకశాంతి | 10 |
| 4. | మతము - రాజకీయం | 8 |
| 45. | నిర్మాణం - విచ్ఛిన్నం | 10 |
| 46. | ముస్లిం పర్సనల్ లా | 10 |
| 47. | ఈమాన్ వాస్తవికత (ఖుత్బాత్ 1వ భాగం) | 18 |
| 48. | ఇస్లాం వాస్తవికత (ఖుత్బాత్ 2వ భాగం) | 15 |
| 49. | ఆరాధనల వాస్తవికత (ఖుత్బాత్ 3వ భాగం) | 18 |
| 50. | జకాత్ వాస్తవికత (ఖుత్బాత్ 4వ భాగం) | 15 |
| 51. | హజ్ వాస్తవికత (ఖుత్బాత్ 5వ భాగం) | 18 |
| 52. | కలిమయే తయ్యిబా అర్థం | 8 |
| 53. | అల్ ఫాతిహా (తఫ్హీముల్ ఖుర్ఆన్) | 6 |
| 54. | ఇస్లామీ మతధర్మం | 15 |
| 55. | పెట్టుబడిదారీ-సామ్యవాదం-ఇస్లాం | 8 |
| 56. | ఇస్లాం దృష్టిలో మద్యనిషేధం | 4 |
| 57. | ధర్మపథం | 8 |
| 58. | సత్యధర్మం | 10 |
| 59. | ఖురానీ గాథలు | 10 |
| 60. | దైవప్రవక్తలు (1వ భాగం) | 8 |
| 61. | దైవప్రవక్తలు (2వ భాగం) | 8 |
| 62. | దైవప్రవక్తలు (3వ భాగం) | 8 |
| 63. | దైవప్రవక్తలు (4వ భాగం) | 10 |
| 64. | నీతి కథలు (1వ భాగం) | 8 |
| 65. | నీతి కథలు (2వ భాగం) | 8 |
| 66. | నీతి కథలు (3వ భాగం) | 10 |
| 67. | నీతి కథలు (4వ భాగం) | 10 |
| 68. | ఈ తల్లి ఒడిలో... | 8 |
| 69. | బుష్రా ఉత్తరాలు | 5 |
| 70. | ప్రియమైన అమ్మకు... | 8 |
| 71. | తీర్పులు | 10 |
| 72. | విరిసిన మొగలు | 10 |
| 73. | మణిహారం (1వ భాగం) | 10 |
| 74. | మణిహారం (2వ భాగం) | 10 |
| 75. | మహనీయుల బాట (1వ భాగం) | 10 |
| 76. | మహనీయుల బాట (2వ భాగం) | 16 |
| 77. | నికాహ్ ప్రసంగం | 2 |
| 78. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర (1వభాగం) | 16 |
| 79. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర (2వభాగం) | 15 |
| 80. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర (3వభాగం) | 35 |
| 81. | దివ్యగ్రంథంలో దైవప్రవక్త | 10 |
| 82. | దైవదాస్యమే మానవ ఔన్నత్యం | 10 |
| 83. | మానవ హక్కులు | 9 |
| 84. | జాతీయ సమైక్యత | 9 |
| 85. | ఇస్లాం ప్రబోధిని (మొదటి భాగం) | 18 |
| 86. | ఇస్లాం ప్రబోధిని (రెండవ భాగం) | 18 |
| 87. | ఇస్లాం ప్రబోధిని (మూడవ భాగం) | 25 |
| 88. | ఇస్లాం ప్రబోధిని (నాల్గవ భాగం) | 30 |
| 89. | బైబిల్‌లో ముహమ్మద్ | 10 |
| 90. | మానవులు - సమస్యలు | 16 |
| 91. | దైవమార్గంలో సతత సమరం-జిహాద్ ... | 10 |

92. ప్రియ ప్రవక్త (సఅసం) 10
93. మానవసేవ 8
94. టెర్రరిజం-ఇస్లామీయ బోధనలు 15
95. మాటల ముత్యాలు 35
96. హజ్రత్ సాలమ్ (రజి) 8
97. సామాజిక న్యాయం ఇస్లాంలోనే సాధ్యం 8
98. ఇస్లామీయ పరిభాషలో జిహాద్ 35
99. రండి! ఈ ప్రపంచాన్ని మారుద్దాం! 20
100. భారతీయ సమాజంలో పరమత సహనం 20
101. నవయుగం నవతరం 8
102. భారత దేశంలో ఇస్లామీ సందేశం 15
103. ఇస్లాం ఉగ్రవాదానికి వ్యతిరేకం 20
104. సత్యాన్వేషణ 15
105. మానవుల్లో సోదరభావం 8
106. శాంతి ఎలా స్థాపితమవుతుంది? 12
107. పరలోక భావన భారతీయ సాంప్రదాయాలు 10
108. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) 12
109. హజ్రత్ ఉమర్ ఫారూఖ్-యే-ఆజమ్ (రజి) 15
110. హజ్రత్ ఉస్మాన్ గని (రజి) 15
111. హజ్రత్ అలీ (రజి) 15
112. ప్రవక్త (సఅసం) వారి ప్రాణమిత్రులు 25
113. అమెరికాలో నవ ముస్లిముల వాస్తవ గాథలు 15
114. ఇస్లాం అధ్యయనం ఎందుకు చేయాలి? 8
115. నిన్ను నీవు తెలుసుకో 10
116. స్వీయ సంస్కరణ 10
117. బాలశ్రామికులు 10
118. జమాఅతె ఇస్లామీ హింద్ ప్రాధాన్యతలు 15
119. దైవదౌత్యం ముగింపు 15
120. ధర్మపథంలో అవరోధాలు 12
121. హజ్రత్ ఆయెషా (రజి) 30
122. ఎడారిపువ్వు 70
123. మానవులంతా ఒక్కటే 8
124. మధురమైన మాటలు 10
125. తూరుపుతావి 30
126. ఖుర్ఆన్ 24 ఆయత్‌లు-ఆక్షేపణలు, వాస్తవికత 12-00
127. ఖుర్ఆన్ అవగాహనం (మొదటి సంపుటం) 150
128. హజ్ పరమార్థం 8
129. ఒక మనిషి రెండు వైఖరులు 8
130. క్యాంపస్ గైడ్ (ఎస్.ఐ.ఓ.) 50
131. ఖుర్ఆన్ దైవగ్రంథం 15
132. తెలుగు అధికార భాష కావాలంటే. . 40
133. దానా హకీమ్ 12
134. దాంపత్య నియమాలు 12
135. ప్రపంచ మతాలు - ఇస్లాం 30
136. భారత స్వాతంత్ర్యోదమం- ముస్లింలు 25
137. మైసూరు పులి - టిప్పుసుల్తాన్ 25
138. షహీద్ యె ఆజం-అష్ఫాఖుల్లా ఖాన్ 25
139. మానవ మహోపకారి ముహమ్మద్ (స) 5
140. మేరాజ్ యాత్ర - సందేశం 10
141. ఒడి నుండి సమాధి వరకు 15
142. రమజాన్ శుభాలకు అర్హులు 8
143. రమజాన్ సత్కార్యాల సమాహారం 20
144. హజ్రత్ ఇమామ్ హుసైన్ 10
145 అంతరిక్ష అధ్యయనం-దివ్యఖుర్ఆన్ 150
146. భారత స్వాతంత్ర్యోద్యమం-ముస్లిం మహిళలు 160
147. ఉమ్మడి కుటుంబం - ఇస్లామ్ 15
148. బహుభార్యత్వం-ఎప్పుడు-ఎందుకు? 15
149. భ్రూణహత్యలు 12
150. వివాహ సంబంధాల ఎంపిక ఎలా చేయాలి? 12
151. వివాహసంబంధాలు-అసమానతా భావాలు ఇస్లామ్ 12
152. వివాహాలు దుబారా ఖర్చులు 12
153. లింగవివక్ష 12
154. సంతానానికి శిక్షణ 12
155. తలాఖ్ 12
156. దిక్సూచి 100
157. జాతి నిర్మాణంలో నైతిక విలువలు 8
158. మీలాదున్నబి 8
159. యథార్థాల అద్దంలో కామన్ సివిల్‌కోడ్ 15
160. కట్న కానుకలు వారసుల ఆస్తిహక్కులు 12
161. మహిళల ఉపాధి - పరిధులు, అవసరాలు 12
162. మహాప్రవక్త సహచరుల సందేశ సరళి 20
163. సత్య సందేశం - ముస్లిమేతరులు 12
164. దైవసాన్నిధ్యం కోసం ఏం చేయాలి? 10
165. విపులా చ పృథ్వీ 50
166. ప్రవక్త(స)పలుకులు జరిగిన సంఘటనలు 15
167. శిక్షణకు తొలిమెట్టు 15
168. దంపతుల హక్కులు 20
169. ఇస్లామీయ ఉద్యమం-కార్యకర్తలు 8
170. బాలల సంవత్సరం-ఇస్లాం సందేశం 10
171. లైంగిక సంబంధాలు ప్రకృతి నియమాలు 25
172. సూక్తి శతకం 15
173. తల్లిదండ్రులు-సంతానం హక్కులు బాధ్యతలు 20
174. The Holy Quran is Infallible 150
175. భారత స్వాతంత్ర్య సంగ్రామం
ముస్లిం యోధులు 1వ భాగం 200
176. భారత స్వాతంత్ర్యోద్యమం-
ముస్లిం ప్రజాపోరాటాలు 100
177. ఇస్లాం సుశిక్షణా వ్యవస్థ 25
178. ఉర్దూ సాహిత్యం 100
179. రమజాన్‌కు స్వాగతం 15
180 ఇస్లాం ధ్యేయం ఏమిటి? 30
181. విజయానికి ఏకైక మార్గం ఇస్లాం 10
182. బాలబాలికలకు ఖుర్ఆన్ పరిచయం 20
183. ఇస్లామీయ రాజ్యంలో ముస్లిమేతరుల హక్కులు 15
184. రమజాన్ ఉపవాసాలు 20
185. ఖుర్ఆన్ ఆడియో కేసెట్ల సెట్టు(60 కేసెట్లు) 1600
186. దివ్యఖుర్ఆన్ ఆడియో సి.డి.లు (4 సి.డి.లు) 100

ZINDAGI BAAD-E-MAUT (Telugu)

విశ్వ వ్యవస్థను పరిశీలనగా చూడండి. ఈ వ్యవస్థలో మానవుని క్రియల నైతిక పరిణామాలు పూర్తిగా వ్యక్తమవగలవా ఈ విశ్వంలో దీనికి అవకాశం లేదని గట్టిగా నమ్మకంతో చెప్పగలను. ఎందుకంటే కనీసం మనకు తెలిసినంతవరకు, నైతిక చైతన్యం గల మరొక సృష్టి ఈ విశ్వంలో లేదు. విశ్వ వ్యవస్థ పూర్తిగా ప్రకృతి సిద్ధాంతాలపై ఆధారపడి నడుస్తోంది. నైతిక సిద్ధాంతాలు ఆచరణలో ఉన్నట్లు ఎక్కడా కానరాదు. ఇక్కడ డబ్బుకు భారమూ, విలువలు ఉన్నాయి. కాని సత్యానికి ఈ రెండూ లేవు. ఇక్కడ మామిడి టెంక ద్వారా మామిడే పుడుతుంది. కాని సత్య బీజము నాటిన వానిపై ఎప్పుడయినా పుష్ప వర్షం కురిసినా తరచుగా పాదరక్షమాలికే ప్రాప్తమవు తుంది. భౌతిక పదార్థాలకు, ఇక్కడ చలామణిలో ఉన్న ప్రకృతి సిద్ధాంతాల ప్రకారం సర్వదా నిర్ణీత ఫలితాలు బయల్పడతాయి.


**TELUGU ISLAMIC PUBLICATIONS TRUST**

Sandesha Bhavanam, Lakkadkote,
Chatta Bazar, Hyderabad 500 002. India.

TRUST

ISBN : 81 - 86826 - 29 - 7